ప్రజలు సుభిక్షంగా ఉండాలి

అభయాంజనేయస్వామికి పూజలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

• మాజీ మంత్రి శ్రీనివా స్‌గౌడ్

పాల మూరు, నవంబర్ 25 : జిల్లా కేంద్రంలోని బృందావన్‌కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయం తృతీయ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి సుప్ర భాత సేవ, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వ హిచారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అభయాంజ నేయస్వామికి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. గ్రంథాలయ సంస్థ మాజీ జిల్లా చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, జగన్ మోహన్‌రెడ్డి, భరత సిం హారెడ్డి, రామంజ నేయులు పాల్గొన్నారు.

పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

జడ్చర్లలోని శ్లోకా పాఠశాలలో సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

• కలెక్టర్ విజ యేందిరబోయి

జడ్చర్ల, నవంబర్ 25 : ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్‌లో వివరాలు నమోదు చేయాలని మహ బూబ్‌నగర్ కలెక్టర్ విజ యేందిర బోయిడేటా ఆప రేటర్లకు సూచించారు. ప్రభుత్వం చేప ట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను ఆమె జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్లోకా పాఠశాలలో సోమవారం కలెక్టర్ పరి శీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పొందుపరచిన నిబం ధలను పక్కాగ పాటిస్తూ అన్ని వివరాలను ఆన్‌లైన్లో జాగ్రత్తగా తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎంఈవో మంజు లాడే, ఎంపీడీవో విజయకుమార్ ఉన్నారు.

ప్రతి దరఖాస్తుకు సరైన సమాధానం ఇవ్వాలి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 25 : ప్రజావాణికి అందిన ప్రతి దరఖాస్తుకు సరియైన సమాధానం ఇవ్వాల్సిందేనని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. సోమవారం కలెక్ట రేట్‌లో నిర్వ హించిన ప్రజావాణిలో కలెక్టర్ ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 80 దర ఖాస్తులు రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార చర్యలకు కలెక్టర్ నివేదించారు.

ఈనెల 30వ తేదీలోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. అంతకు ముందు కలెక్టర్ జడ్చర్ల డాక్టర్ బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల, శ్లోకా పాఠశాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీ ప్రక్రియను పరి శీలించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, జెడ్పీ సీఈవో వెంకటరెడ్డి, డీఆర్‌డీవో నర్సింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నీటిశుద్ధి కేంద్రం పరిశీలన

జడ్చర్ల, నవంబర్ 25 : జడ్చర్లలో మండలంలోని మల్లె బోయిన్‌పల్లి గ్రామం వద్ద గల నీటిశుద్ధి కేంద్రాన్ని సోమవారం కలెక్టర్ విజ యేందిరబోయి పరి శీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ వెంక టరెడ్డి, కమిషనర్ లక్ష్మారెడ్డితో తాగునీటి సరఫరా, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాబేయే రోజుల్లో నీటి సర ఫరాలో సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

• హాజ రైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర, నవంబర్ 25 : మండలంలోని అడవి అజిలా పుల్, లక్ష్మిపల్లి గ్రామాల్లో నిర్వహించిన దేవతామూర్తులు నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. అడవి అజిలా పుల్ గ్రామంలో పోతురాజు, కోట మైసమ్మ, తంగేళ్ల మైసమ్మ, బొడ్రాయి గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను నిర్వ హించారు. అదేవిధంగా లక్ష్మిపల్లిలో ఊరగట్టు ఆది హనుమాన్ నూతన ఆలయం నిర్మాణంతో పాటు ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనలకు ఆయా గ్రామాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్ రెడ్డి, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యప్ప సేవలో అంబర్‌పేట ఎమ్మెల్యే

బాలానగర్, నవంబర్ 25 : మండలంలోని దుందుభి వాగు తీరంలోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వామి దీక్షలో ఉన్న ఆయన ఉదయం ఆల యానికి రాగా ఆలయ అర్చకులు, మండలంలోని అయ్యప్పస్వాములు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట పాల మూరు ఓబీసీ సెల్ అధ్యక్షుడు తిరుపతి స్వామి, రమేశ్‌నాయక్, యాదయ్య, సాయిచరణ్, రాజు, మహేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు

• నారాయణ పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న పేట కలెక్టర్

ధన్వాడ, నవంబర్ 25 : మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని, నాణ్యత లోపిస్తే సహించేది లేదని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని మోడల్ పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో నాణ్యతను కచ్చితంగా పాటించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థులు సూచిం చడంతో ఏజెన్సీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఎందుకు పెట్టడం లేదని నివేదిక ఇవ్వాలని తాసీల్దార్ సింధుజ, ఎంఈవో గాయత్రి, అధికారి యాదయ్య శెట్టిలను ఆదేశించారు. అనంతరం గోటూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే అన్‌లైన్ జరుగుతుందా లేదా, అని తాసీల్దార్‌ను అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సింధుజ, ఎంఈవో గాయత్రి, ఎంపీడీవో సాయి, ధన్వాడ సింగిల్ విండో చైర్మన్ వెంక టరాం రెడ్డి, ఎంపీవో వెంక టేశ్వర్‌రెడ్డి, విండో సీఈవో వెంక ట్రా ములు పాల్గొన్నారు.

తప్పులులేకుండా నమోదు చేయాలి

నారాయణపేట టౌన్, నవంబర్ 25 : సమగ్ర కుటుంబ సర్వే డేటాను ఎలాంటి తప్పులు లేకుండా ఆన్ లైన్‌లో నమోదు చేయాలని పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వ హిస్తున్న డేటా ఎంట్రీ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆన్ లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు.

ఘనంగా వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవం

మక్తల్, నవంబర్ 25 : వ్యాయమ ఉపా ధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సత్యసాయి మందిరంలో వ్యాయామ ఉపాధ్యా యులకు నారాయణపేట జిల్లా సైకిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 25 వ్యాయామ ఉపా ధ్యాయ దినోత్సవం సందర్భంగా మక్తల్ పట్ట ణంలోని వ్యాయామ ఉపా ధ్యా యులందరిని శాలువాతో ఘనంగా సన్మానించామన్నారు. వ్యాయామాలతోనే విద్యార్థుల శరీరం ఆకృతి పెరు గుతుందని తెలిపారు. మక్తల్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ వ్యయమ ఉపాధ్యా యులు, విద్యార్థులు ఉన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

బాలానగర్, నవంబర్ 25 : అగ్ని ప్రమాదాలను నివారించే దిశగా విద్యార్థులకు కనీస అవగాహన కలిగి ఉండాలని జడ్చర్ల అగ్నిమాపక శాఖ అధికారి రాఘవేందర్ అన్నారు. సోమవారం బాలానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వ హించిన కార్యక్రమంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. వివిధ రకాల అగ్ని ప్రమాదాలను ఎదుర్కోవడంపై జాగ్రత్తలు, సూచనలు చేస్తూ ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌లింగం, అధికారి చంద్రకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాకొండ లో పశువైద్య శిబిరం

మరికల్, నవంబర్ 25 : మరికల్ మండలంలోని రాకొండ గ్రామంలో సోమవారం పశువైద్యా శాఖ అధికారులు పశువైద్యా శిబిరంను నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పశువులకు వైద్య పరీక్షలను నిర్వ హించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహదేవ్ మాట్లాడుతూ పశువుల్లో గర్భాదరణ, ముతి రోగాలు తదితర వాటిని పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. పశువుల సంరక్షణకై ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ డాక్టర్ వాసుదేవుడు, సిబ్బంది శ్రీనివాసగౌడ్, నర్సింహులు, ఖాజా, శ్రీకాంత్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో రికార్డుల పరిశీలన

నారాయ ణపేటరూరల్, నవంబర్ 25 : మండలంలోని అప్పక్ పల్లి, లక్ష్మీపూర్, అంత్వార్, అయ్యావారిపల్లి గ్రామాల్లోని ఆయా పాఠశాలలను ఎంఈవో బాలాజీ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని పలు రికార్డులను పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనం బియ్యాన్ని, వంటలను పరి శీలించారు.

సకాలంలో ఉపకార వేతనాలు

నారాయణపేట, నవంబర్ 25 : కళాశాలల్లో విద్యనభ్య సించే విద్యార్థులకు ప్రభుత్వం సకాలంలో ఉపకార వేతనాలు అందిస్తుందని ట్రైనీ కలెక్టర్ గరిమనరుల అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపకార వేతనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డీఎ స్‌డీవో ఉమాపతి, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయం సిబ్బంది నర్సిం హులు, వసంత్, ఖలీద్, చంద్రయ్య, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ గాంధీజీ సిద్ధాంతాలు తెలియాలి

మూసా పేట, నవంబర్ 25 : గాంధీజీ సిద్ధాం తాలు ప్రతిఒక్కరికీ తెలియాలని విశ్రాంత డీఈవో విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం బాపు బాటలో.. సత్యశో ధన పాద యాత్ర అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామం నుంచి బయలుదేరి మూసా పేట మండల కేంద్రానికి చేరుకున్నది. పాదయా త్రకు మూసాపేటలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్రాంత డీఈవో మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలను విడనాడాలని, గాంధీజీ సిద్ధాంతాలను పాటించాలని కోరారు. కార్య క్రమంలో ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.

27న పరిచయ కార్యక్రమం

మహ బూబ్‌నగర్ విద్యావి భాగం, నవంబర్ 25 : ఈనెల 27వ తేదీన పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు పరిచయ (ఇం డక్షన్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ అన్నారు. సోమవారం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. జీవి తాన్ని ఉన్నతంగా ఎలా మలచుకోవాలనే విషయాలపై వక్తలు ఇండక్షన్ ప్రోగ్రాంలో వివరిస్తారని పేర్కొన్నారు. పాలమూరు యూనివర్సిటీ ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణయ్య, అధ్యాపకులు అర్జున్‌కుమార్, భూమయ్య, గౌస్, రవికుమార్, శ్రీనివాస్, మధు, సురేశ్, గాలెన్న పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నాణ్యతలో రాజీ పడొద్దు

కృష్ణ, నవంబర్ 25 : మండలంలోని కున్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రత్యేక అధికారి ఖలీల్, ఎంఈవో నిజాముద్దీన్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరి శీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంలో అప్రమత్తంగా ఉండాలని ప్రధానోపాధ్యా యులకు సూచించారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మక్తల్, నవంబర్ 25 : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న టువంటి మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని మక్తల్ ఎంపీడీవో రమేశ్ అన్నారు. సోమవారం మం డలంలోని చిట్యాల, పసు పుల, మక్తల్ మున్సిపాలి టీలోని చందాపూ ర్, తిరుమలాపూర్, దాసరి దొడ్డి ప్రభుత్వ పాఠశాలలను ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లా డుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మక్తల్‌లోని ఆయా పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనానికి ఉప యోగించే బియ్యం నాణ్యతను పరిశీలిం చామన్నారు. మక్తల్ మండలం చిట్యాల ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో కిచెన్ షెడ్ లేనందున మధ్యాహ్నం భోజనాన్ని ఆరో బయట వండుతున్నట్లు తెలిపారు. తిరుమలాపూర్ ప్రాథమిక పాఠశాలలో వంట ఏజెన్సీ లేకపోవడంతో చందాపూర్ నుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు.

మరికల్‌లో..

మరికల్, నవంబర్ 25 : విద్యార్థులకు నాణ్యా మైన భోజనం అందించాలని తాసీల్దార్ జమీల్ అన్నారు. సోమవారం మండలంలోని తీలేరు ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. తీలేరు పాఠశాలలో భోజనం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు.

బాధ్యతలు స్వీకరించిన కోనేటి పుష్పలత



బాధ్యతలు స్వీకరించిన పుష్పలత

జడ్చర్ల, నవంబర్ 25 : జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన కోనేటి పుష్పలత సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన చైర్‌పర్సన్ కోనేటి పుష్పలతను జడ్చర్ల మున్సిపల్ కౌన్సిలర్లు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన కోనేటి పుష్పలతను సోమవారం మున్సిపల్ ఎల్లక్టి షన్ బృందం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు కోట్ల ప్రశాం త్‌రెడ్డి, రాజు, శశికిరణ్, చైతన్య, జ్యోతికృష్ణారెడ్డి, నందకిశోర్ గౌడ్ చైతన్యచౌహన్, వెంకటేశ్, కరీం, జంగయ్య, బాలస్వామి, మల్లేశ్, రాజ శేఖర్, నరేశ్, కిరణ్, రామకృష్ణ ఉన్నారు.

SHRIRAM Finance **వాహనములు అమ్మబడును**

S.No.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS06UC-2102	TATA XENON YODHA PICK UP	2018
2	TS08UD-2892	HYUNDAI XCENT-P	2016
3	TS06UE-2534	MARUTI DZIRE DIESEL-P	2020

పై వాహనాలు తేదీ : 26-11-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
H.No.1-5-41, 2nd Floor, Opp: Susrutha Peoples Hospital, Newtown, Mahabubnagar - 509001. Telangana. Cell: 9849981330.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Talari Sailu S/o Venkatappa, age 45 years, Occ: Business, R/o H.No. 1-77, Maddur Village & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** Talari Sathyamma W/o Sailu, age 41 years, Occ: Business, R/o H.No.1-77, Maddur Village & Mandal, Narayanpet Dist., **Co-Borrowers/ Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తి తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
The Residential open plot admeasuring 100.00 Sq.Yrds out of Sy.No.175/A1 situated at Maddur Village & Mandal, Narayanpet Dist.,Which is bounded as under: **East:**Plot No.12, **West:** Plot No. 23, **North:** 30" Road, **South:** Plot No.22.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kaverammapet కి చెందిన Syed Hasham S/o Syed Jaffar, aged 23 years, Occ: Business, R/o H.No. 12-16, Kaverammapet, Jadcherla Mandal, Mahabubangar Dist., **Applicant/ Borrower** Syed Jaffar S/o Syed Moinoddin, aged 46 years, Occ: Business, R/o H.No.12-16, Kaverammapet, Jadcherla Mandal, Mahabubnagar Dist., **Co-applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of open plot, an extent of 88.88 sq.yards, equivalent to 74.40 Sq.mts., situated within the limits of Kaverammapet Village of Jadcherla Mandal, Mahabubnagar Dist.
హద్దులు : East : 2.6 ft lane, **West:** 18 ft road **North:** 4ft lane, **South:** H.No.12-16 of MD. Quthbuddin
K. CHANDRA MOULI B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Aleem Nagaraju S/o Hanmireddy, age 31 years, Occ: Business, R/o H.No.2-58, Jaklair Village, Makthal Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** Varsha S/o Aleem Nagaraju, age 26 years, Occ: Business, R/o H.No.2-58, Jaklair Village, Makthal Mandal, Narayanpet Dist., **Co-Borrowers/ Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తి తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
The Residential open plot No.36 admeasuring 200.00 Sq.Yrds out of Sy.No.36 situated at Makthal Village & Mandal, Narayanpet Dist. Which is bounded as under: **East:**15" Road, **West:** Plot No. 40, **North:** 15" Road, **South:** Plot No.35.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు K.Sathish S/o K. Ramulu, age 30 years, Occ: Business, R/o H.No.5-34/1, Ambedkar nagar, Makthal Village & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తి తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
The Residential open plot admeasuring 250.00 Sq.Yrds out of Sy.No.5 situated at Makthal Village & Mandal, Narayanpet Dist., Which is bounded as under: **East:** Remaining plot of Kala Sharada, **West:** Road, **North:** Plot of Vijayalaxmi, **South:** Weekly Bazar Road.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

సీఎం బహిరంగసభ ఏర్పాట్ల పరిశీలన

అమిస్తాపూర్‌లో సీఎం సభాస్థలిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్/భూత్పూర్, నవంబర్ 25 : భూత్పూర్ పట్టణ పరిధిలోని అ మిస్తాపూర్ గ్రామ శివారులో ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగనున్న బహిరంగసభను ఏర్పాట్లను సోమవారం కలెక్టర్ విజయేందిరబోయి, దేవరకద్ర ఎ మ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చర్య లు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిరబోయి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అధి కారులకు సూచించారు. సభా ప్రాంగణంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలను తీసుకోవాలని తెలిపారు. భూత్పూరు మం డలం అమిస్తాపూర్‌లో ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న రైతు సదస్సు, ముఖ్యమంత్రి పాల్గొనే సభ కార్యక్రమాలు ఏర్పాట్లను సోమవారం రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందర్‌రావు, వ్యవసాయశాఖ కమిషనర్ గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిర బోయి మా ట్లాడుతూ వ్యవసాయ అనుబంధ శాఖలచే 150కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేసి అధు నాతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాలు, ప్రదర్శనలు, లైవ్ డెమోలు నిర్వహిస్తారని తెలిపారు. స్టాల్స్ ఇన్‌ఛార్జిగా డీఏవో వ్యవహరిస్తారని, డీఆర్వో సమ న్వయ అధికారిగా వ్యవహరిస్తారని, అదనపు కలెక్టర్లు పర్యవేక్షణ చేయనున్నట్లు రాష్ట్ర అధికారులకు కలెక్టర్ నివేదించారు. కార్యక్రమంలో ఎస్పీ జానకి, డీఎస్పీ వెం కటేశ్వర్లు, ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, అధికా రులు పాల్గొన్నారు.

రూ.9.50కోట్లతో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు

• రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించిన అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, నవంబర్ 25 : జడ్చర్లలో రూ.9.50కోట్లతో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. సోమవారం నుంచి జడ్చర్లలో నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ యూనిట్–19 రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలను సోమవారం రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనరెడ్డితో కలిసి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు అధికప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యార్థులు క్రీడల్లో రాణించడా నికి త్వరలోనే స్పోర్ట్స్‌స్కూల్స్, స్పోర్ట్స్ కళాశాలలను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టబోతున్నారని పేర్కొన్నారు. జడ్చర్లలో రూ.9.50కోట్లతో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని, నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బాస్కెట్‌బాల్ కోర్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివ సేనరెడ్డిని కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతిఅల్వాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రాజేందర్‌గౌడ్, ఎంఈవో మంజులాదేవి, డీఐవో పాల్గొన్నారు.

వాహనం బోల్తా : ఒకరి మృతి

మూసా పేట(అడ్డాకుల), నవంబర్ 25 : దైవదర్శనాలు చేసు కొని తిరిగి వెళ్తుండగా కారు బోల్తాపడి ఒకరిమృతి చెందగా, ఐదుగురికి గాయా లైన ఘటన మండలం చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాసులు కథనం మేర కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా పెద్ద వడుగూరు మండలం, చిన్న వడుగూరు గ్రామానికి చెందిన రా మంజ నమ్మ(65) కుటుంబ సభ్యులు మొత్తం 6 మంది తవే రా కారులో ఈనెల 21వ తేదీన గ్రామం నుంచి తీర్థ యాత్రలకు బయలుదేరారు. పలు దేవాలయాలను దర్శించుకొని భద్రాచలానికి చేరుకున్నారు. అక్కడ స్వామి దర్శనం చేసుకొని తిరిగి స్వగ్రామానికి బయలు దేరగా మార్గమ ధ్యలో సోమవారం తెల్లవారు జామున హైదరా బాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తూ అడ్డాకుల మండలం కాటవరం జాతీయ రహదారిపైకి రాగానే వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. దీంతో వాహనం బోల్తాపడుతూ కర్నూల్ నుంచి హైదరా బాద్ వైపు వెళ్లే రోడ్డుపై పడింది. ఆ సమయంలో అటువైపు నుంచి ఎలాంటి వాహనాలు రాక పోకడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వాహనంలో ఉన్న రామంజనమ్మకు, రామలక్ష్మమ్మలు తీవ్రంగా గాయ డ్డారు. మిగతా నలుగురికి స్వల్ప గాయలయ్యాయి. వారిని స్థానికుల సమాచారం మేరకు ఎల్అండ్‌టీ అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు రమంజనమ్మను హైదరాబా ద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందిందని ఎస్సై తెలిపారు. ఈ విషయంపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

• ఎస్పీ జానకి

రిజిస్టర్లను పరిశీలిస్తున్న ఎస్పీ జానకి

హన్వాడ, నవంబర్ 25 : ప్రజలు పోలీస్‌స్టే షన్‌కు వచ్చి ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఎస్పీ జానకి అన్నారు. సోమవారం ఆమె పోలీస్‌స్టే షన్‌ను ఆకస్మీకంగా తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను పర్యవేక్షించి, ఫిర్యాదుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు అందుబా టులో ఉండి వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై దృష్టి పెట్టి పరిష్కరించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు పోలీస్‌స్టే షన్‌పై నమ్మకం కలిగేలా ప్రతిఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. మండలంలో మిస్సింగ్ కేసులు, శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలు కూడ పోలీసులకు అన్ని విధాలుగా సహకరించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ గాంధీనాయక్, ఎస్సై వెంకటేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

నవాబ్‌పేట, నవంబర్ 25 : సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ ధరావత్ జానకి పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం నవాబ్‌పేట పోలీస్‌స్టే షన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టే షన్‌లో పలు రికార్డులు, స్టేషన్ ఆవరణలోని పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ పరిసరా ప్రాంతంలో మొక్కలు నాటారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంక టేశ్వర్లు, రూరల్ సీఐ గాంధీనాయక్, ఎస్సై విక్రమ్ ఉన్నారు.

అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

నారాయణపేట, నవంబర్ 25 : ప్రజావా ణిలో ప్రజలు అందించిన అర్జీలను చట్ట ప్రకారం పరి శీలించి సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. సోమవారం పట్ట ణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణికి మొత్తం 7 ఫిర్యా దులు వచ్చాయి. బాధితులతో నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచరాదని, వెంటనే పరిష్కరించాలని సంబం ధిత పోలీసు అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. సివిల్ ఫిర్యాదులు కోర్టులో పరిష్కరించుకోవాలని బాధితులకు సూచించారు.

అర్జీలను పెండింగ్‌లో ఉంచొద్దు

అర్జీలు అందజేస్తున్న బాధితులు

నారాయణపేట టౌన్, నవంబర్ 25 : ప్రజావాణిలో ప్రజలు అందించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్ప టికప్పుడు పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ గరిమనరుల అన్నారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 25 ఫిర్యా దులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలు విన్నవిస్తూ అర్జీలు అంద జేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంచందర్, ఏవో జయసుధ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

నవాబ్‌పేట, నవంబర్ 25 : విద్యార్థులు ఓ లక్ష్యం నిర్దేశం చుకొని అందుకు తగ్గ కృషి చేస్తే తప్పకుండా విజయం వరిస్తుందని ట్రైనీ ఐపీఎస్ అధికారి శర ణ్‌గోపీనాథ్ పేర్కొన్నారు. మండలంలోని తీగలపల్లిలో శిక్షణ సివిల్ సర్వీస్ అధికారులు శర ణ్‌గోపీనాథ్, కుమార్ శుభం, సౌమ్యా మిశ్రా, విశా ఖగుప్తా, అశుతో ష్‌గుప్తాలు సోమవారం గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాల యాలు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరా మ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, నాయకులు చెన్నయ్య, ఆశన్న పాల్గొన్నారు.

పోలేపల్లి పాఠశాలను సందర్శించిన శిక్షణ ఐఏఎస్ అధికారులు

జడ్చర్ల, నవంబర్ 25 : జడ్చర్ల మండలంలోని పోలేపల్లిలో గ్రామ అధ్యయనానికి వచ్చిన శిక్షణ సివిల్‌స ర్వీసెస్ అధికారుల బృందం సోమవారం గ్రామంలోని ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. కార్యక్రమంలో శిక్షణ ఐఏఎస్ అధికారులు పరుల్ సింగ్, ఆదిత్యరాజ్, సుమెర్‌కుమార్ కాలే, హరిప్రసాంత్, మన్సి రాజీవ్ గోఖలే, ఎంపీడీవో విజయకుమార్, ఎంఈవో మంజులా దేవి ఉన్నారు.

యువకుడి మృతి

దామరగిద్ద, నవంబర్ 25 : మండంలోని కానుకుర్తి గ్రామానికి చెందిన యువకుడు మ్యాథరి నర్సి ములు (34) పరిం చమీద నుంచి కింద పడి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు మ్యాథరి నర్సిములు బతుకుదెరువుకోసం హైదరా బాద్‌కు వెళ్లి భవన కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం హైదరా బాద్‌లో ఓ బిల్డిం గ్‌లో పని చేస్తున్న క్రమంలో నిచ్చెన లాంటిది పరంచ కడుతున్న క్రమంలో అదుపుతప్పి పై నుంచి కింద పడి గాయాలపాల య్యాడు. గమనించిన చుట్టు పక్కన వారు అతడిని దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), నవంబర్ 25 : కౌకుంట్ల మండలం తిర్మలా పుర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వడె కృష్ణయ్య తల్లి బుడ్డమ్మ అనా రోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు సరో జిరెడ్డి మృతురాలి కుటుం బాన్ని పరామర్శించి సాను భూతితెలిపారు.

సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసన బాట

మహ బూబ్‌నగర్ విద్యావి భాగం, నవంబర్ 25 : సమగ్ర శిక్షా అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వ హిస్తున్న ఉద్యో గులను రెగ్యులర్ చేయాలంటూ తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నాయకులు (టీఎ స్‌ఎ స్‌యూఎస్) సోమవారం కలెక్టరేట్ ఏవో శంకర్‌కు సమ్మె నోటీసును అందజేశారు. మినిమం టైం స్కేల్ ఇవ్వనందున వివిధ దశలో నిరసనలు చేపట్టామని టీఎ స్‌ఎ స్‌యూఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస ఉద్యోగ భద్రత లేకుండా నిజ జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొం టున్నారన్నారు. సమగ్ర శిక్ష ఉద్యో గులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాద గిరి, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు మొగులయ్య, విష్ణు, బాలరాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, SYED KHAJAMOINUDDIN, R/o: H.No: 7-2-17, NEW PREM NAGAR, MAHABUBNAGAR TOWN AND DIST-509001, TG. Changed my name As "KHAJA MOINUDDIN" S/o: RAJ MOHAMMED
NT-326869

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748